దేశవ్యాప్తంగా బీడీ కార్మికుల వేతనం ఒకేలా ఉండాలి..

- బీడీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కడారి రాములు

సిరిసిల్ల టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా వేతనాలు ఉండకుండా దేశ వ్యాప్తంగా బీడీ కార్మికుల వేతనం ఒకేలా ఉండాలే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీడీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కడారి రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం కార్మిక భవనంలో ఆల్ ఇండియా బీడీ, సిగార్, టొబాకో వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో ఈనెల 29,30న వేములవాడలో నిర్వహించనున్న జాతీయ కౌన్సిల్ సమావేశం కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీడీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కడారి రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ మాట్లాడారు. ఈనెల 29 వేములవాడలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశానికి ఉంటుందన్నారు. అదే రోజు తిప్పాపురం బస్టాండ్ నుంచి బింగి మహేష్ ఫంక్షన్‌హాల్ వరకు భారీర్యాలీ ఉంటుందన్నారు. ఈనెల 30న 14 రాష్ట్రాల కౌన్సిల్ సభ్యులతో సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బీడీ కార్మికులు, భవిష్యత్ పోరాటాలపై చర్చ జరుగుతుందన్నారు. బీడీ కార్మికులకు దేశవ్యాప్తంగా ఒకే వేతనం వేయి బీడీలకు రూ.300 ఇవ్వాలని, బీడీ పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలన్నారు. జాతీయ కౌన్సిల్ సమావేశంతో పాటు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు కేవీ అనుసూర్య, కార్యదర్శి అజ్జ వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కుల శాంత, నాయకులు సుంకపెల్లి శాంత, గాజుల లింగం, కొండ ఈశ్వరి పాల్గొన్నారు.

నీటి వనరుల లెక్క పక్కా..



- గణన షెడ్యూల్ ఖరారు
- ఐదేళ్లకు ఒకసారి చిన్ననీటి వనరుల లెక్కలు
- జిల్లాలో సెన్సెస్ సిబ్బందికి శిక్షణ
- గణన కోసం ప్రత్యేక యాప్ రూపకల్పన
- 2017-18 గణన రికార్డుల ప్రకారం సర్వే

జిల్లాలో చిన్ననీటి వనరుల లెక్కలు ఎలా..

మండలం	వ్యవసాయ, బోరు బావులు	చెరువులు, కుంటలు
రుద్రంగి	1573	23
చందుర్తి	4083	68
వేములవాడ రూరల్	3050	47
బోయిన్‌పల్లి	3197	41
వేములవాడ	1865	43
సిరిసిల్ల	1367	18
కోనరావుపేట	5691	175
వీర్నపల్లి	2154	53
ఎల్లారెడ్డిపేట	4955	48
గంభీరావుపేట	5033	104
ముస్తాబాద్	4891	65
తంగళ్లపల్లి	4881	68
ఇల్లంతకుంట	4827	90
మొత్తం	47567	840

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

చిన్న నీటి వనరుల లెక్కలు తేల్చడానికి రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం సన్నాహాలు మొదలు పెట్టింది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి చేపట్టే చిన్ననీటి వనరుల గణన ఈనెల మూడో వారంలో ప్రారంభించనున్నారు. ఇందుకోసం సర్వేకు సంబంధించిన సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ చిన్ననీటి వనరుల సెన్సెస్‌పై మార్గ నిర్దేశం చేశారు.

జిల్లాలోని 13 మండలాల్లోగల 171 రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే చేసే విధంగా వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ పాలనా అధికారులను చిన్ననీటి వనరుల సర్వేకు నియమించారు. వీరికి శిక్షణ అందించిన తర్వాత సర్వే ప్రారంభిస్తారు. సీపీవోతో పాటు ఇతర శాఖల అధికారులకు గణన ప్రక్రియ పర్యవేక్షించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. జలశక్తిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు క్రితమే గణనకు షెడ్యూల్ ఖరారు చేసింది. అందులో భాగంగా జిల్లా లో చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులు, బోర్ బావులతో పాటు రెండువేల హెక్టార్లు సాగునీరు అందించే మినీ ప్రాజెక్టులను సైతం గణనకు పరిగణన లోకి తీసుకొని లెక్కిస్తారు. గ్రామాల వారీగా నీటి వనరుల లెక్కలు తీసుకొని కేంద్ర జలశక్తి శాఖకు నివేదిస్తారు. భవిష్యత్తులో నీటి వనరులకు సంబం ధించి పథకాల రూపకల్పనకు నిధుల కేటాయింపు, నీటి లభ్యత ఆధారంగా వ్యవసాయ సాగు పథకాలు కూడా రూపకల్పనకు గణన తోడ్పడుతుందని భావిస్తున్నారు.

వ్యవసాయ బావులు, బోర్‌వెల్స్ లెక్క ఇదీ..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017-18 చిన్న నీటి వనరుల గణన ప్రకారం సిరిసిల్ల, వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి, బోయిన్‌పల్లి, ఇల్లంతకుంట,

మిగతా 8వ పేజీలో..

చిన్న నీటి వనరుల గణనకు ఏర్పాట్లు

పీబీ శ్రీనివాసచారి, సీపీవో



జిల్లాలో చిన్ననీటి వనరుల గణనకు ఏర్పాట్లు చేశాం. ఐదేళ్లకు ఒకసారి చిన్న నీటి వనరుల గణన ప్రభుత్వం చేపడుతుంది. ఇందుకోసం ఎన్యూమ నేటర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చిన తర్వాత సర్వే ప్రారంభమవుతుంది. ఈసారి సాంకేతికత ఆధారంగా ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేస్తాం.

'పది' ఫీజును చెల్లించిన కేంద్ర సహాయ మంత్రి

- ఇన్‌చార్జి కలెక్టర్‌కు చెక్కు అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



ఇన్‌చార్జి కలెక్టర్‌కు చెక్కును అందిస్తున్న బీజేపీ నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మోదీ గిఫ్ట్ పేరుతో సిరిసిల్ల జిల్లాలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండిసంజయ్‌కుమార్ చెల్లించారు. తన వేతనం నుంచి చెల్లిస్తానని బండి సంజయ్ కుమార్ ఇచ్చిన హామీ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కలిసి రూ 4లక్షల 93వేల 500 చెక్కును అందించారు. సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా 3948మంది పిల్లలు పదో తరగతి చదువుతున్నారని, వారందరి పరీక్ష ఫీజును చెల్లించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారే కావడంతో వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష ఫీజులు కూడా చెల్లించకలేకపోతున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి తెలుసుకుని ఈ మేరకు తన వేతనం నుంచి పరీక్షల ఫీజులు చెల్లిస్తానని జిల్లా కలెక్టర్‌కు లేఖలు రాశారన్నారు. అందులో భాగంగానే ఆయన చెక్కును పంపించడంతో తాము కలెక్టర్‌కు అందజేశామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలోనే మోదీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిళ్లను ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరంలో మోదీ కిట్స్ పేరుతో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు చదువుకునే పిల్లలందరికి స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, జామెట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, స్టీల్‌వాటర్ బాటిల్స్‌లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, ఠాణే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 19-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, HNO.7-78 ,1వ అంతస్తు,,గంగా రెడ్డి రోడ్, మంచిర్యాల,మంచిర్యాలజిల్లా,తెలంగాణ-504208

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BLMPYPJ2502170001	SADASHIVUDU AGGILA		

వేలం తేది: 19-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.3-2-3,భారతీయ కాంప్లెక్స్,జెండా చౌరస్తా దగ్గర,పెద్దపల్లి-505172.పెద్దపల్లిజిల్లా తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
LXMNRPJ2505070014	SALIGANTI CHARANJEJA	GDVRKPJ2505200002	PARAKALA ASHOK
MNTHNPJ2505070003	KONDAPAKA SATHYA PRAKASH	MNTHNPJ2505270002	SURAMPUDI MAHESH
LXMNRPJ2505070015	SALIGANTI CHARANJEJA	LXMNRPJ2505290003	SREEDHAR M

వేలం తేది: 24-11-2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.7-7-55,1వ అంతను,7-7-56,2వ అంతను,తహసిల్ చౌరస్తా,జగిత్యాల,జగిత్యాలజిల్లా,తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MTPL1PJ2505120002	RAMU BATTHINI	JAGTIPJ2505160001	PENDALA RAJAIAH
KORTLPJ2505150004	GOGULA KAVITHA	JAGTIPJ2505170006	VANITHA GOLLAPELLY
KORTLPJ2505150001	M D RAFI	MTPL1PJ2505300008	MOHD AMER AHMED

వేలం తేది: 24-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,జోనల్ ఆఫీసు ఎదురుగా,ఎల్ ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KNMG3PJ2505020007	MOHAMMAD SANA HADIA	KMNG2IP2502170001	KOTHA RAVINDER
KMNG2PJ2505050006	GOURISHETTI SURYA KUMARI	KMNG2PJ2505190001	THIRUPATHI DODLA
KMNG2PJ2505090002	SRINIVAS KADARLA	KNMG3PJ2505190006	EMMADOJU SRINATH
KMNGRPJ2505090001	BANDI RANJITH KUMAR	KMNG2PJ2505190002	SRINIVAS ENDRALA
KMNGRPJ2505150003	BOOSA SUNNY	KNMG3PJ2505310005	RAJANI KUMARI KATHULA
KMNG2PJ2505160004	CHANDRA REDDY KARIVEDA	KNMG3PJ2505310006	RAJANI KUMARI KATHULA
KMNG2PJ2505170004	SWAROOPA RANI BOSHALLA	KMNG2PJ2505310001	CHANDRASHEKAR REDDY JUVVANTHULA
		KMNGRPJ2503010015	MADUGULA RAKESH

వేలం తేది: 24-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-1-61 నుండి 8-1-65,1వ అంతస్తు,జననీ కాంప్లెక్స్,హైదరాబాద్ రోడ్,సిద్దిపేట-502103,తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
HUNBDPJ2505080005	RAJITHA MOUTAM	HUNBDPJ2505150007	SATYANARAYANA VODDEPALLI
HUNBDPJ2505120006	RENUKA PACHIMATLA		
HUNBDPJ2505160002	RAVI NUNAVATH		

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,జోనల్ ఆఫీసు ఎదురుగా,ఎల్ ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
HUZRDPJ2505020003	SYED GOREMIYYA	JMKNTPJ2505270002	VENKATESH RAM

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ కె.రమేష్/ రాజ్ కుమార్ ను** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.11.2025 సం/- అధీకృత అధికారి
స్థలం: కరీంనగర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల రాస్తారోకో..



గంభీరావుపేటలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

గంభీరావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట-లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం రాస్తారోకో చేపట్టారు. కేజీ టూ పీజీ వద్ద ప్రధాన రహదారిపై విద్యార్థులు బైఠాయించి, మానేరు వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని ఆందోళన చేపట్టారు. లింగన్నపేట వాగుపై బ్రిడ్జి లేక గంభీరావుపేటకు చదువుల కోసం వచ్చే తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అటు మల్లారెడ్డిపేట, ఇటు నర్మాల మానేరు మీదుగా తిరిగి రావల్సి వస్తోందని వాపోయారు. లేదా మానేరు వాగు దాటుకుంటూ భయంభయంగా రావల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, అప్పటి వరకు తాత్కాలిక మట్టి రోడ్డువేసి ఇబ్బదులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆందోళన తెలిసి తహసీల్దార్ మారుతిరెడ్డి అక్కడికి చేరుకుని వారిని సముదాయించారు. నాలుగు రోజుల్లో తాత్కాలిక మట్టి రోడ్డును పూర్తిచేసి, ఈ మార్గం గుండా తిరిగి వాహనాలు నడిచే విధంగా చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో శాంతించారు. ఈ ఆందోళనలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా చిన్ననీటి వనరుల గణన

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

సిరిసిల్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : చిన్ననీటి వనరుల గణన పకడ్బందీగా చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. చిన్ననీటి వనరుల గణనపై డీఆర్డీవో, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీవో తదితర శాఖల జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్లలోపు విస్తీర్ణం ఉన్న జలవనరుల గణన మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని వెల్లడించారు. ఆఫీసర్‌గా తహసీల్దార్, ఎంపీఎస్‌వో, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్‌వైజర్‌గా ఉంటారని, జీపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఏఈవోలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసీల్దార్, ఎంపీఎస్‌వో, నీటి పారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ గణనపై 15వ తేదిలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను గణన చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, సీపీవో శ్రీనివాసాచారి, డీఆర్డీవో శేషాద్రి, డీఏవో అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలకు ఎంపిక



ప్రశంసా ప్రతం, జ్ఞాపికను అందుకుంటున్న విద్యార్థిని త్రిపుర

ఎల్లారెడ్డిపేట, నవంబరు10(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ల్యాగల త్రిపుర రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలకు ఎంపికైందని హెచ్‌ఎం మురళీధర్ సోమవారం తెలిపారు. టీ-సాట్, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయిలో పోటీల్లో విద్యార్థిని త్రిపుర అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, హెచ్‌ఎంలు శారద, భాగ్యరేఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారని చెప్పారు. విద్యార్థిని త్రిపుర ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



సైకిళ్లను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

చందుర్తి నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : చందుర్తి మండలం బండపల్లి, జోగాపూర్ గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి విద్యార్థులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమకూర్చిన సైకిళ్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, నాయకులు మార్త సత్తయ్య, పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు, చిర్రం తిరుపతి, బోరుగాయ తిరుపతి, అయోధ్య పర్శరాములు, మనోహర్‌రెడ్డి, లక్ష్మణ్ మోతుకూపల్లె రాజశేఖర్, పత్తిపాక శ్రీనివాస్, రాజు బండెల వెంకటేష్, కుసుంబ లింగారావు, జలందర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక చర్యలు

- వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటుందని, జిల్లాలో ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులు కోరారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర మంత్రులు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా అధికారులుతో జిల్లాలో ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించి ఇప్పటివరకు కొనుగోలు చేసి ధాన్యం, పత్తిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిందని దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు, ఇతర ఏర్పాట్లు సిద్దం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాట్లు చేసి కొనుగోలు కేంద్రాలల్లో టార్పిన్‌కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్‌లను సిద్ధం చేసుకోవాలనిసూచించారు. రైతులు పత్తి, ధాన్యం పంటల అరబెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు.

ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు..

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని కోరారు. పత్తి, మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించాలని ఆమె సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో శేషాద్రి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చంద్రప్రకాష్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, డీటీవో లక్ష్మణ్, మెప్మ ఏవో మీర్జా ఫసహత్ అలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, "VANAMAMALI KRISHNA MOHAN" S/O. VANAMAMULAI JAGANMOHANA CHARY, R/O. H.NO: 4-131/1,SHIVAJI NAGAR, AREWADA, HUZURABAD,KARIMNAGAR.I HAVE CHANGED AS "VANAMAMULAI KRISHNA MOHAN" S/O. VANAMAMULAI JAGANMOHANA CHARY

AJK-17426

CHANGE OF NAME

★ I, VELLUMULLA RAJU (Old Name) S/o. Prakash Rao, H.No. 2-10-161/1, Jyothinagar, Karimnagar Dist.-505001. TS have changed my name as VELMULA RAJU(New Name) S/o. V.PRAKASH RAO for all purpose

AJK-0000

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతి ప్రకటనలకై సంప్ర: 99854 11174

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్: 9703618691, 99854 10640

జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 99854 11262

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను నవంబర్ 21, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :ఆదిలాబాద్- రాజీవ్‌నగర్	
664857015020	[illegible]
శాఖపేరు: ఆరేపేట	
220062001449	గుండవేణి అఖిల్
220062000754	మామిడి అక్కమ్మ
220062000993	మామిడి అక్కమ్మ
220062001697	కాంబోజ రమేష్
220062001745	దొనకొండ గంగ కిశోర్
220062001782	రాస క్రాంతి కుమార్
220062001839	[illegible]
220062001896	[illegible]
శాఖపేరు :భూపాలపల్లి	
440062002467	రేపాక వెంకటేశ్వర్లు
440062002644	[illegible]
440062003194	[illegible]
శాఖపేరు :బోధన్	
376962007265	సయ్యద్ ఉస్మాన్
శాఖపేరు :బోయిన్‌పల్లి	
761262000245	[illegible]
శాఖపేరు :చంద్రంపేట	
220162001169	[illegible]
220162001407	[illegible]
శాఖపేరు :ధీపీటీకియాల్	
221862002680	గుంపల్లి వెంకటయ్య
221862002049	[illegible]
శాఖపేరు :గజ్వేల్	
774157000031	జగల్ కిశోర్ ఉపాధ్యాయ్
శాఖపేరు :హుస్నాబాద్	
787562000698	[illegible]
శాఖపేరు :హుజూరాబాద్-తెలంగాణ	
362962005898	[illegible]
362962005901	[illegible]
362962006286	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-అల్వాపురి టౌన్‌షిప్	
728662001193	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-కొండాపూర్	
424557000013	కిషన్ కుమార్ సింగ్
శాఖపేరు :హైదరాబాద్-ఎల్బీనగర్	
131462001813	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-రాంపల్లి	
465662000160	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-తిలక్ రోడ్	
453457000008	[illegible]
శాఖపేరు :హైదరాబాద్ -తుక్కుగూడ	
721362000688	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-అల్వాల్	
111757000026	ప్రశాంతి తడకమళ్ల
111757000027	ప్రశాంతి తడకమళ్ల
111762002154	[illegible]
శాఖపేరు : హైదరాబాద్-చందానగర్	
058857000049	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :హైదరాబాద్-గచ్చిబౌలి	
111462005740	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-హస్తినాపూర్	
386657000040	[illegible]
శాఖపేరు :హైదరాబాద్-కూకట్‌పల్లి	
631262032964	నరేంద్ర భారతి మరిన
శాఖపేరు :హైదరాబాద్-మాదాపూర్	
004062025637	సంగీత ఇంద్ర
004062025616	సంగీత ఇంద్ర
004062029656	[illegible]
శాఖపేరు :ఇల్లందు	
286362002126	[illegible]
శాఖపేరు :జగిత్యాల	
280862000697	[illegible]
280862009248	[illegible]
శాఖపేరు :జనగాం	
070362016723	[illegible]
070362017781	[illegible]
శాఖపేరు :కరీంనగర్	
043857000118	[illegible]
శాఖపేరు :కరీంనగర్-కోతిరాంపూర్	
240062002013	సయ్యద్ అబ్దుల్ సలాం
శాఖపేరు :కరీంనగర్-మంకమ్మతోట	
130762002628	[illegible]
శాఖపేరు :ఖానాపూర్	
630857001905	[illegible]
శాఖపేరు :కోకనపాకపల్లి	
222262001125	[illegible]
శాఖపేరు : కోరుట్ల	
775562000685	[illegible]
శాఖపేరు :కూకట్‌పల్లి -వివేకానందనగర్	
180557000084	[illegible]
శాఖపేరు :లింగంపల్లి	
762162000632	[illegible]
శాఖపేరు :మాదాపూర్	
220762000793	[illegible]
220762001103	[illegible]
శాఖపేరు :మహబూబాబాద్	
750162004048	[illegible]
750162003414	[illegible]
శాఖపేరు : మహబూబ్‌నగర్	
068962030826	[illegible]
068962031354	[illegible]
068962031419	[illegible]
068962032004	[illegible]
068962032907	[illegible]
శాఖపేరు : మెదక్	
069062023808	[illegible]
069062025281	[illegible]
శాఖపేరు :మిర్యాలగూడ	
280662007806	[illegible]
280657000014	[illegible]
280662008356	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :మోతీల	
236757000040	[illegible]
శాఖపేరు :ముదోల్-ఆంధ్రప్రదేశ్	
204562001717	[illegible]
204562006703	[illegible]
204562005173	[illegible]
శాఖపేరు :నాగర్ కర్నూల్	
377762005717	[illegible]
శాఖపేరు :నకిరేకల్	
380062005420	[illegible]
శాఖపేరు :నల్గొండ	
059962009891	[illegible]
శాఖపేరు :పరకాల	
749262002663	[illegible]
శాఖపేరు : పెద్దపల్లి	
068362016711	[illegible]
శాఖపేరు :సాలకపూర్	
286562002116	[illegible]
286562002129	[illegible]
శాఖపేరు :షాద్‌నగర్	
379962005130	[illegible]
శాఖపేరు :సిద్దిపేట	
069162020851	[illegible]
069162023368	[illegible]
శాఖపేరు :సిరిసిల్ల-తెలంగాణ	
363262005077	[illegible]
363262006153	[illegible]
శాఖపేరు : సూర్యాపేట	
280762009545	[illegible]
శాఖపేరు :ఉప్పల్	
222362001260	[illegible]
శాఖపేరు :ఉత్తనూర్	
222462001285	[illegible]
222462001292	[illegible]
శాఖపేరు :వనస్థలిపురం	
030462006644	[illegible]
030462006714	[illegible]
శాఖపేరు :వెల్లుల్ల	
221362001587	[illegible]
శాఖపేరు :వికారాబాద్	
395862003590	[illegible]
395862003038	[illegible]
శాఖపేరు :వనపర్తి	
131162023486	[illegible]
131162023745	[illegible]
131162024573	[illegible]
శాఖపేరు : కడప	
067462011061	[illegible]

తేది:11.11.2025

ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్,హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ (భూపాలపల్లి), జనగాం, మెదక్, కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,నిజామాబాద్, నిర్మల్,మంచిర్యాల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

కోతుల బెడదకు చెక్..



ఎలుగుబంటి వేషంలో తిరుగుతున్న పంచాయతీ కార్మికుడు


వేములవాడ రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లో తిరుగుతూ ఇళ్లలో బీభత్సం సృష్టిస్తున్నాయి. కోతులకు మహిళలు, వృద్ధులు, చిన్నారులు భయపడుతు న్నారు. దీంతో వట్టెంల గ్రామకార్యదర్శి కృష్ణమోహన్ కోతులను కట్టడి చేయాలని నిర్ణయించుకు న్నాడు. పంచాయతీసిబ్బందిలో ఒకరికి ఎలుగుబంటి వేషం వేయించి గ్రామంలో కోతులున్న చోట అతడిని తిప్పుతున్నాడు. కోతులు ఎలుగుబంట్లకు భయపడుతాయని, ఈ పద్ధతి సత్ఫలితాలను ఇస్తుందని తెలుసుకుని అవలంబిస్తున్నట్లు కార్యదర్శి తెలిపాడు.

ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి గాయాలు

హుజూరాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆగిఉన్న బైక్‌ను మరో బైక్ వచ్చి ఢీకొట్టిన ఘటనలో సోమవారం ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. హుజూరాబాద్ పట్టణానికి చెందిన గడ్డం హర్షవర్ధన్ కాంగ్రెస్ కార్యాలయం ఎదుట తన ద్విచక్రవాహనాన్ని ఆపి మిత్రులతో మాట్లాడుతున్నాడు. ఈ క్రమంలో ఓ యువకుడు బైక్‌ను అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి హర్షవర్ధన్ బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో హర్షవర్ధన్‌కు గాయాలవడంతో ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదాల నివారణకు కసరత్తు

- రోడ్ సేఫ్టీ అధికారుల బృందం పర్యటన
- ప్రమాద స్థలాల గుర్తింపు, నివారణ చర్యలకు సూచనలు



సుల్తానాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజల ప్రాణల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించగా, రోడ్ సేఫ్టీ అధికారుల బృందం సోమవారం రహదారిని పరిశీలించింది. ఆర్‌అండ్‌బీ ఈఈ బాబు సింగ్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, సీఐ సుబ్బారెడ్డి, రోడ్డు నిర్మాణసంస్థ అధికారులు పాల్గొన్నారు.

● ఆక్రమణల తొలగింపునకు చర్యలు..

రాజీవ్ రహదారిని ఇరువైపులా ఆక్రమించుకొని దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రమేష్ తెలిపారు. మూడు రోజుల క్రితం జిల్లా కేంద్రంలో కలెక్టర్ రోడ్ సేఫ్టీ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించి, రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో భాగంగా రహదారి ఆక్రమణలు తొలగించాలని సూచించారని ఈ మేరకు సోమవారం రోడ్ సేఫ్టీ అధికారుల బృందం సుల్తానాబాద్‌లో పర్యటించిందని పలు శాఖల అధికారులు సూచనల వేరకు రోడ్డు సెంటర్ నుంచి 50 ఫీట్ల వరకు వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామ న్నారు. రోడ్డు మధ్య నుంచి వరువైపులా 50 ఫీట్ల వరకు ఎలాంటి ఆక్రమణలు ఉండకుండా తొలగించుకోవాలని యజమానులకు సూచించారు. వారు తొలగించకపోత రోడ్డు సేఫ్టీ అధికారుల కమిటీ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగిస్తామన్నారు.

● ఎస్సారెస్పీ కాలువపై వంతెన నిర్మాణ ప్రతిపాదనలు

ఈ ప్రాంతంలో అత్యధికంగా రైస్‌మిల్లులు ఉన్న కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువ మీదుగా వంతెన నిర్మించడం వల్ల రైస్‌మిల్లు నుంచి వచ్చే లారీలు నేరుగా యూటర్న్ నుంచి వెళ్లేలా ప్రతిపా దనలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైస్‌మిల్లులకు చెందిన లారీలు రాంగ్ రూట్లో రా వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎస్సా రెస్పీ కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని సిఫార్సు చేశారు. కాట్నపల్లి సమీపంలోని కోమండ్ల పల్లి రోడ్డు నుంచి లారీలు రాంగ్ రూట్‌లో కాట్న పల్లి వైపు వస్తున్నాయని, ఇలా రావడం వల్ల ప్రమా దాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు అక్కడికి యూటర్న్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

● సుల్తానాబాద్ పట్టణంలో రోడ్డు ఆక్రమణలు...

సుల్తానాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి శాస్త్రీనగర్ వరకు రాజీవ్ రహదారిని రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాదారులు ఇంటి యజమానులు ఆక్రమించారు. మరికొందరు కాలువలను కూడా ఆక్రమించుకొని నిర్మాణాలు చేయడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. బస్టాండ్ నుంచి తెలంగాణ చౌక్ వరకు హోటళ్ళు, ఇతర దుకాణాల మూలంగా వాహనదారులు హోటళ్లకు వెళ్లడానికి వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు. దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రోడ్డు ఆక్రమించడంతో రహదారిపై వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి

● ప్రమాద స్థలాల పరిశీలన..



రైసు మిల్లుల ప్రాంతంలో పరిశీలిస్తున్న రోడ్ సేఫ్టీ అధికారులు

రోడ్ సేఫ్టీ అధికారుల బృందం రహదారిపై గతంలో ప్రమాదాలు జరిగిన పలు ప్రాంతాలను సందర్శించింది. మలుపుల వద్ద కనీస హెచ్చరిక బోర్డులు లేకపోవడం, వేగ నియంత్రణ సూచనల లేమి, రోడ్డు భద్రత నియమ నిబంధనల పై ప్రజలకు అవగాహన లేకపోవడం, రహదారి పక్కన అనధికారిక నిర్మాణాలు, ఆక్రమణలు వల్ల ప్రమా దాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ప్రత్యేకంగా రైస్‌మిల్లులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం, రోడ్డు పక్కన పార్క్ చేసే లారీలు, ఇతర వాహనాలు ప్రమాదా లకు కారణమవుతున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

పోలీసుల పేరిట చోరీ

సుల్తానాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పోలీసులమంటూ ఓ ఇంటికి ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఆరుతులాల బంగారం, పదివేల నగదును తీసుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి.. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామానికిచెందిన రమేష్ కరీంనగర్‌లోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో పనిచేస్తున్నాడు. సోమవారం ముగ్గురు వ్యక్తులు రమేష్ ఇంటికివచ్చి తలుపుకొట్టగా తల్లి లక్ష్మి తెరిచింది. ముగ్గురు వ్యక్తులు ఇంట్లోకి జొరబడి ఇల్లంతా తనిఖీచేశారు. బీరువా తెరిపించి అందులోని ఓ బ్యాగును తీసుకున్నారు. అందులో ఆరుతులాల బంగారం, పదివేల నగదు ఉండగా వాటిని స్వాధీనం చేసుకుని మీరు రేపు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి నగలు, నగదు తీసుకెళ్లాలని, అక్కడ అధికారులు విచారిస్తారని చెప్పి ఉడాయించారు. వచ్చిన ఆగంతకులు పోలీసులుకాదని నిర్ధారించుకొనిబాధితులు పోలీసులకుఫిర్యాదు చేశారు.

మద్యం షాపుల్లో చోరీలు

కోల్‌సిటీ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని కూరగాయల మార్కెట్ సమీపంలోని రెండు మద్యం షాపుల్లో ఆదివారం రాత్రిచోరీ జరిగింది. వెనుకవైపు ఉన్న కిటికీల్లో నుంచిలోనికి దూరిన అగంతకులు కౌంటర్‌లోఉన్న చిల్లరడబ్బులు, 5పెట్టెల మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. రెండు షాపుల్లో సీసీ కెమెరాల డీవీఆర్‌లను ఎత్తుకెళ్లారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు, క్లూస్ టీమ్ ఘటన స్థలంలో పరిశీలన జరిపారు.

ఖని జనరల్ ఆసుపత్రిలో దొంగల చేతివాటం

● రోగుల అటెండర్ల నుంచి డబ్బులు, సెల్‌ఫోన్లు మాయం

కళ్యాణ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో దొంగలు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. సోమవారం గోదావరిఖనికి చెందిన ప్రసాద్ భార్య ప్రసవం కాగా ఆయన బయట ఉన్న రెస్ట్‌హాల్‌లో నిద్రిస్తుండగా సెల్‌ఫోన్‌నుదొంగలు ఎత్తుకెళ్లారు. బెల్లంపల్లికి చెందిన ప్రభాకర్ భార్య ఆసుపత్రిలో చికిత్సపొందుతుండగా రెస్ట్ రూమ్‌లో నిద్రిస్తుండగా అతనిజేబులో నుంచి డబ్బులను కొట్టేశారు. చోరీలపై ఆసుపత్రి ఆర్‌ఎంవో రాజుకు ఫిర్యాదు చేయగా పోలీసులకు సమాచారం అందించారు. రెస్ట్‌రూమ్‌లో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని రోగుల అటెండర్లు కోరుతున్నారు.

దొంగతనం కేసులో జైలు శిక్ష

సుల్తానాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గర్రెపల్లిలో 2024లో జరిగిన ఓ దొంగతనం కేసుకు సంబంధించి నిందితునికి సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్‌జడ్జి 18నెలల జైలుశిక్ష, వంద రూపాయల జరిమానా విధిస్తూ సోమవారం తీర్పుచెప్పారు. తాళంవేసి ఉన్న ఓఇంటిలో 2024లో ఖమ్మంకు చెందిన గుర్రం కోటేశ్వర్ దొంగతనానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఉన్న రెండులక్షల నగదు, బంగారు ఆభరణాలు చోరీచేశాడు. పోలీసులు కేసు నమోదుచేయగా తగినసాక్ష్యాదారాలు కోర్టులో ప్రవేశపెట్టడంతో కోటేశ్వర్‌కు జైలుశిక్ష విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ తీర్పు చెప్పారు.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం



మల్లేశం(ఫైల్)

గన్నేరువరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బోయిని మల్లేశం(45) అనే రైతు అప్పులబాధతో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నరేందర్‌రెడ్డి, స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లేశం తనకున్న రెండెకరాల్లో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇటీవల కురిసిన వర్షాలకు వరిపంట నేలకొరిగి నష్టపోయాడు. రెండేళ్ల కిందట తన కూతురు అనారోగ్యంతో మృతి చెందింది. ఆర్థిక ఇబ్బందులతో పదిలక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై ఈనెల 5న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. మల్లేశం భార్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య



జలంధర్(ఫైల్)

తంగళ్లపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మచ్చ జలందర్(60) ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కథనం ప్రకారం.. కొంతకాలంగా జలంధర్ అనారోగ్యసమస్యలతో బాధపడుతు న్నాడు. కాళ్లనొప్పులు తదితర అనారోగ్య సమస్యల ఉండడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య పద్మ ఉంది. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ బావిలో పడి యువకుడి మృతి



శ్యాంరాజ్(ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తారుపల్లిలో ప్రమాదవశాత్తు బావిలోపడి సూరం శ్యాంరాజ్(24) అనే యువకుడు మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు చెప్పిన ప్రకారం.. సూరం శ్యాంరాజ్ ఆదివారం సాయంత్రం పత్తిచేను వద్దకు వెళ్లాడు. అతను ఇంటికి రాకపోయేసరికి కుటుంబసభ్యులు ఎక్కడవెతికినా జాడ కనిపించలేదు. సోమవారం ఉదయం చేను పక్కన ఉన్న ఒక రైతు వ్యవసాయ బావి ముందు సూరం శ్యాంరాజ్ చెప్పులు విడిచి ఉండటంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి వెతికారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జగదీశ్వర్‌రావు వ్యవసాయ బావిని పరిశీలించి గజ ఈతగాళ్లను పిలిపించి వెతకగా శ్యాంరాజ్ మృతదేహం కనిపించింది. మంచినీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తుబావిలో జారిపడినట్లుగా కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. శ్యాంరాజ్ బసంత్‌నగర్‌కు చెందిన అమ్మాయితో వివాహం కుదిరింది. ఈ నెల 23న పెళ్లి నిశ్చయం కాగా ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు కలచివేసింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి



కొంరయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

వీణవంక, నవం బరు 10 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన నల్లగోని కొంరయ్య(55) అనే గీత కార్మికుడు సోమవారం తాటిచెట్టు పైనుంచి జారిపడి మృతిచెందాడు. వృత్తిలో భాగంగా కొంరయ్య సోమవారం సాయంత్రం చెట్టుఎక్కి కొమ్మలు తీస్తున్నాడు. ఈ క్రమంలో కాలు జారి కిందపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మంథనిరూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపూర్- నాగేపల్లి గ్రామాల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమవారం యువకుడు మృతిచెందాడు. మంచిర్యాలకు చెందిన తాళ్లూరి సాయిశ్రావణ్(30) అనేయువకుడు శ్రీరాంపూర్‌లో సింగరేణిలో ఉద్యోగం చేస్తుండగా శిక్షణలో భాగంగా భూపాలపల్లికి వెళ్లి మంథని వైపు వస్తున్నాడు. ఈక్రమంలో బైకు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టడంతో శ్రావణ్ అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

ప్రతి రోజూ పచ్చి పులుసు పెడతారా..?

- భోజనం నాసిరకంగా ఉంటోంది..
- ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం
- జమ్మికుంట ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

జమ్మికుంట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): 'పిల్లలకు ప్రతిరోజు పచ్చి పులుసు పెడుతున్నారు. దీంతో పిల్లలు కడుపు నొప్పి అంటున్నారు. నాసిరకం కోడిగుడ్లు, కూరగాయలతో వంటలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత కడుపునొప్పిగా ఉంటుందని పిల్లలు అంటున్నారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు.. ఈ రోజు పరిస్థితి తీవ్రంగా మారింది. 26 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి'.. ఇది జమ్మికుంట ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన.. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 26మంది విద్యార్థులు సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పచ్చి పులుసు, అలసంద, ఆలుగడ్డ, టమాట, కోడిగుడ్డుతో భోజనం చేశారు. తిన్న తర్వాత తరగతి గదిలోకి వెళ్లిన వారిలో 26మంది కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో బాధ పడ్డారు. ఉపాధ్యాయులు వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు 14 మందిని అడ్మిట్ చేసి, మరో 12 మందికి మందులు ఇచ్చి పంపించారు. నాసిరకం కోడిగుడ్డు తినడంతో విద్యార్థినులకు ఫుడ్‌పాయిజన్ అయ్యిందని, విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉంటోందని, కూరగాయలు, నూనె, కోడిగుడ్లు, మసాలాలు, చింతపండు, ఇతర పదార్థాలు అధ్వానంగా ఉన్నాయని మండిపడ్డారు. ఈ విషయంపై పలుమార్లు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా పటించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంఈవో హేమలత అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు.

● మెరుగైన వైద్యం అందించండి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

భగత్‌నగర్: అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైనవైద్యం అందించాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ అన్నారు. విద్యార్థినులు ఫుడ్‌పాయిజ్‌తో ఆస్పత్రిలో చేడంతో వారి ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ పమేలాసత్పతితో ఫోన్‌లో మాటాడారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

● ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు

- ఎంపీ ఈటల రాజేందర్

జమ్మికుంట: రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యంతో తరుచూ ఇలాంటి సంఘ టనలు జరుగుతున్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై అధికారులతో మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

● విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్

జమ్మికుంట: విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయమై మంత్రి స్పందించారు. ఉన్నతాధి కారులతోపాటు సీనియర్ నాయకుడు దేశిని కోటికి ఫోన్‌చేసి సంఘటనపై తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యం ముఖ్యమని, మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంజాయి పట్టివేత

ఎల్లారెడ్డిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామశివారులోని సీతారామచంద్రస్వామి ఆలయం కమాన్‌వద్ద ఇద్దరు యువకుల నుంచి 100గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి సోమవారం తెలిపారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన యువకులు మామిండ్ల విశాక్, మరాఠి విక్కీలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో సాగుతున్న గంజాయి విక్రయాలపై తమకు, 100 డయల్‌కు సమాచారం అందించాలని కోరారు.

రాయపట్నం శివారులో..

ధర్మపురి : ధర్మపురి మండలం రాయపట్నం శివారులో ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేసి మంచిర్యాలకు చెందిన తగరపు రాజు అనే వ్యక్తివద్ద 130గ్రాముల గంజాయి సోమవారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రాజుపై కేసు నమోదుచేశారు. యువత ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి,మాదకద్రవ్యాలకు బానిస కాకూడదని అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలను ఎవరైనా సరఫరా చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లందకుంట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరాములపల్లెకు అక్రమంగా ఇసుకతరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్‌ను స్టేష న్‌కు తరలించినట్లు, ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎంబీఏ రెండు, నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జూలై 2025లో నిర్వహించిన ఎంబీఏ రెండు, నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను సోమవారం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్ విడుదల చేశారు. ఫలితాలను శాతవాహనవెబ్‌సైట్ www.satavahana.ac.inలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



పట్టుకున్న రేషన్ బియ్యం బస్తాలు

గంగాధర, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం రంగరావుపల్లిలో ఓ ఇంట్లో నిలువఉంచిన రేషన్‌బియ్యాన్ని సోమవారం విజిలెన్స్, సివిల్‌సప్లయి అధికారులు పట్టుకున్నారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ వివరాల ప్రకారం.. రంగరావుపల్లిలోని ఓ ఇంటిని రమేష్ అనే వ్యక్తి నెలరోజుల క్రితం అద్దెకు తీసుకున్నాడు. గ్రామాల్లో సేకరించిన రేషన్‌బియ్యాన్ని నాలుగు గదుల్లో నిలువ ఉంచాడు. సమాచారం అందుకున్న అధికారులు దాడులు నిర్వహించారు. బియ్యాన్ని రెండువ్యాన్లలో లోడు చేసి జిల్లాకేంద్రానికి తరలించారు. సుమారు 140క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు సమాచారం. దాడుల్లో జిలెన్స్ అధికారి వరుణ్‌ప్రసాద్, సివిల్ సప్లయి డీటీ ఉషారాణి ఉన్నారు.

తల్లిదండ్రులను ఇంటి నుంచి వెళ్లగొట్టిన కొడుకు

- పోలీసులకు ఫిర్యాదు
- ప్రజావాణిలో కలెక్టర్‌ను ఆశ్రయించిన వృద్ధ దంపతులు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట దంపతులు

సుల్తానాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఉన్న తండ్రిని పట్టించుకోకుండా ఇంటి నుంచి వెళ్ళగొట్టిన సంఘటన పెద్దపల్లిజిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో సోమవారం చోటుచేసుకొంది. కొడుకు కోడలి పై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని దంపతులు పోలీసులను ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన లచ్చయ్య ప్రమీల దంపతులకు ఐదుగురు కుమారులు. అందరూ స్థిరపడ్డారు. లచ్చయ్య సింగరేణి ఉద్యోగం చేసి పదవీ విరమణ పొంది రామకృష్ణాపూర్‌లో ఉంటున్నాడు. పిల్లలను పెంచి పెద్దచేసి వారిని ప్రయోజకులుగా చేశారు.

నెల రోజుల క్రితం ఫైల్స్ ఆపరేషన్ చేసుకున్న లచ్చయ్య స్వగ్రామం కాట్నపల్లికి వచ్చాడు. లచ్చయ్యకు చెందిన ఇంటిలో పెద్దకుమారుడు ఉంటుండగా అతడితో కలిసి ఉన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు, ఆస్పత్రికి తీసుకు వెళ్లడంలో, ఇతర సహాయ పనులు చేయడంలో ఏ కొడుకూ ముందుకు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి వచ్చిన తమను కొడుకు కోడలు తిండి పెట్టకుండా మానసికంగా, శారీరకంగా కష్టపెట్టారని, దూషిస్తు ఇంటి నుంచి బయటకు వెళ్ళగొట్టారన్నారు. ఆస్తులు అనుభవించడమే కాకుండా తమను ఇంటి నుంచి గెంటేసిన కొడుకు, కోడలుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సదరు కొడుకు పెద్దపల్లిలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తున్నాడని దంపతులు తెలిపారు. ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

పెళ్లి చేయడం లేదని తండ్రిని చంపిన తనయుడు

● గతంలో తల్లిపైనా దాడి



గంగనర్సయ్య(ఫైల్)

మెట్‌పల్లి టౌన్, నవంబరు10 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేయడం లేదని జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడకు చెందిన ఎల్ల గంగనర్సయ్య(74) అనే వృద్ధుడిని అతడి కుమారుడు అన్వేష్ తలపై కర్రతో ఆదివారం దాడి చేయగా సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గంగనర్సయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా అన్వేష్ హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసి ఐదేళ్లుగా ఇంటివద్దనే ఖాళీగా ఉంటున్నాడు. తనకు పెళ్లి చేయాలని, తన గురించి పట్టించుకోవాలని అన్వేష్ పలుమార్లు ఇంటిలో గొడవలు చేశాడు. ఐదు నెలల క్రితం ఇంట్లో గొడవలు జరగ్గా తల్లి రమాదేవిని అన్వేష్ కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమైంది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జైలుకు వెళ్లాడు. కాగా తండ్రి ఎల్ల గంగనర్సయ్య కొడుకు మీద ప్రేమతో బెయిల్ మీద జైలు నుంచి విడిపించారు. అన్వేష్ ప్రవర్తనలో మార్పు రాకపోగా తనకు వివాహం చేయడం లేదని ఆదివారం తండ్రి ఎల్ల గంగనర్సయ్యపై కర్రతో దాడి చేశాడు. దీంతో గాయాలతో నర్సయ్య ఇంట్లో పడిపోయాడు. కాగా దాడి విషయాన్ని అన్వేష్ తన చిన్నబావకు తెలపగా నర్సయ్యను మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో సోమవారం ఎల్ల గంగనర్సయ్య మృతిచెందాడు.

మృతుడి చిన్నకుమార్తె హారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉంటే అన్వేష్ ఒక సైకోలా వ్యవహరిస్తాడని, ఎప్పుడు ఎలా ఉంటాడో అర్థం కాదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

మాయమైపోయిన.. మన అందెశ్రీ..

● జిల్లాతో సన్నిహిత సంబంధం



2013లో ఉగాది కవి సమ్మేళనంలో అందెశ్రీ(ఫైల్)

కరీంనగర్ కల్చరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పశుల కాపరి నుంచి పాటను ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన ప్రముఖకవి, గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ ఇకలేరు. తీవ్రఅనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లోని తననివాసంలో గుండెపోటుతో ఒక్కసారిగా కూలిపోయి మృతి చెందారు. ఉమ్మడిజిల్లాతో ఆయనకు సన్నిహిత సంబంధం ఉంది. కరీంనగర్‌లో 2001డిసెంబరు 8న ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీకళాశాలలో జరిగిన తెలంగాణ మాండలిక సాహిత్యం సదస్సుకు వచ్చారు. 2014లో జరిగిన ఎన్నీల ముచ్చట్ల ప్రథమ వార్షికోత్సవానికి, 2017లో జరిగిన ఎన్నీల ముచ్చట్ల నాలుగో వార్షికోత్సవానికి హాజరయ్యారు. జూలపల్లిలో ఎన్నారై ఆకెనపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన శివాలయ ప్రతిష్ఠ ప్రారంభోత్సవంలో అందెశ్రీ పాల్గొన్నారు. 2013లో ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. గతనెల19న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అన్నవరం దేవేందర్ కవితా సంపుటి ఆవిష్కరణకు హాజరయ్యారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతోపాటు అక్కపల్లి శివారులో సోమవారం రాత్రి జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మండల కేంద్రం శివారులో సింగారం గ్రామానికి చెందిన రాము అతని స్నేహితుడు రమేశ్‌తో కలిసి బైక్‌పై సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డిపేటకు వస్తున్న క్రమంలో గుర్తు తెలియని ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీకొట్టి పారిపోయింది. గంభీరావుపేట మండలం గజసింగవరంలోని నవీన్ తన మిత్రుడితో కలిసి వీర్నపల్లి నుంచి ఎల్లారెడ్డిపేట వైపుకు వస్తూ అక్కపల్లి గ్రామశివారులో ప్రధాన రహదారిపై ఉన్న ధాన్యం కుప్పలను ఢీకొని గాయాలపాలయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

రాజన్న దర్శనానికి ఇబ్బందులు

● గుడి బయట టెంకాయిలు కొట్టి వెళ్లిన భక్తులు

● అందినకాడికి దండుకున్న దళారులు



ఆలయ ప్రధాన ద్వారం మూసివేసివేయడంతో నిరీక్షిస్తున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా వేములవాడలో సోమవారం రాజరాజేశ్వరస్వామి దర్శనానికి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలయంలో స్వామివారికి వీఐపీ భక్తులకు దర్శనం సులభమే అయినప్పటికీ సామాన్య భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. ఆలయ ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకునేందుకు ఓపికలేని అనేకమంది భక్తులు ఆలయ మెట్ల వద్దనే టెంకాయలు కొట్టి తిరుగుముఖం పట్టారు. సామాన్య భక్తుల అవసరాలను ఆసరాగా తీసుకొని దళారులు అండినకాడికి దండుకున్నారు. రాజన్న దర్శనానికి వెళ్లేందుకు ఏ క్యూలైన్ వైపు వెళితే దర్శన భాగ్యం కలుగుతుందో తెలియక అటుఇటు తిరుగుతున్న భక్తులను దళారులు డబ్బులు తీసుకొని క్యూలైన్‌ల వైపు తీసుకెళ్లారు. రాజన్న ఆలయం వద్ద ఒక్కసారిగా రద్దీ పెరగడంతో రాజగోపురం ఎదురుగా ఉన్న గేటుతో పాటు దక్షిణం వైపున్న మెట్ల ప్రధాన గేటు మూసివేసి ఆంక్షలు విధించారు. ఆదివారం భక్తులు ఒకేసారి తోసుకొని రావడంతో ముందస్తు చర్యలు చేపట్టారు. దీంతో స్వామివారి దర్శనా నికి వచ్చిన భక్తులు ఎటువైపు వెళ్లాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. సులభ్ కాంప్లెక్స్ వైపు ఉన్న మెట్ల ద్వారా భక్తులకు సాధారణ దర్శన క్యూలైన్‌లోకి అనుమతి ఇచ్చారు. ఈ క్యూలైన్ వైపు వెళ్లే దారి తెలియక భక్తులు దక్షిణ ద్వారం వైపే నిలిచిపోయారు. వికలాంగులు, వృద్ధులు, వీఐపీలు వచ్చిన సమయంలో పోలీసులు అప్పుడప్పుడు గేటు తీసి లోనికి అనుమతించారు. దీంతో భక్తులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజన్న దర్శనం చేసుకొని వెళ్లేవారికి మధ్యాహ్నం 2గంటలకు ఉత్తరద్వారం నుంచి అవకాశం కల్పించారు. అయితే రాజగోపురం వద్ద అనౌన్స్‌మెంట్ లేకపోవడంతో భక్తులు ఎటు వెళ్లాలో తెలియలేదు. ఇక్కడ మైక్ ఏర్పాటుచేసి తరుచుగా భక్తులకు సూచనలు చేయాల్సిన అవసరం ఉంది. ఆలయంలో రద్దీ పెరగడంతో తలనీలాలు సమర్పించేందుకు భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. రాజన్న దర్శన భాగ్యం లభించని భక్తులు భీమేశ్వరాలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.

● రాజన్న సన్నిధిలో భక్తజనసంద్రం

వేములవాడ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం సోమవారం భక్తజనసంద్రమైంది. దాదాపు 50వేలకు పైగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు చెల్లించారు. దీంతో ఆలయానికి దాదాపు రూ.40లక్షల ఆదాయం సమకూరింది. స్వామివారి లఘు దర్శనానికి కనీసం మూడు గంటల సమయం పట్టింది. ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేలాదిమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కార్తీక మాసం సందర్భంగా భీమేశ్వరస్వామి దేవస్థానంలో వేలాదిమంది భక్తులు కోడెల మొక్కులు చెల్లించారు. ఆలయంలో స్వామివారికి భక్తులు అభిషేక పూజలు చేశారు. కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి 11మంది రుత్వికులతో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలకు అర్చనలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి అర్చకులు మహాలింగార్చన నిర్వహించారు. రాజరాజేశ్వరస్వామి, భీమేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మకు బోనాలు సమర్పించారు. కార్తీకమాసం సందర్భంగా భీమేశ్వరాలయం వద్ద కార్తీక దీపోత్సవం నిర్వహించారు. సోమవారం రాత్రి సుహాసినీలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు.

● రాజన్న ఆలయంలో పర్యవేక్షించిన ఈవో రమాదేవి

భక్తుల రద్దీ పెరగడంతో రాజన్న ఆలయంలో ఈవో రమాదేవి పర్యవేక్షించారు. రద్దీ పెరగడంతో ఈఈ రాజేష్‌తో చర్చించి ఉత్తర ద్వారం వైపు నుంచి భక్తులు వెళ్లేందుకు అనుమతిచ్చారు. భీమేశ్వరాలయంలోనూ ఈవో పర్యవేక్షించారు. భీమన్న సన్నిధిలో ఏఈవో శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్‌లు నూగూరి నరేందర్, శ్రీనివాస శర్మలు భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో 50మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేశారు.

నేటి నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా పాఠశాలల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లాకార్యదర్శి బానబోయిన వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిర్లా ఇంటర్నేషనల్ స్కూల్‌లో అండర్-14,-17విభాగాల్లో బాలబాలికలకు జోనల్ స్థాయి స్క్వాష్, సాఫ్ట్‌టెన్నిస్ పోటీలను, జిల్లా కేంద్రంలోని క్రీడాపాఠశాలలో అండర్-14,-17బాల బాలికలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ నిర్వహించనున్నారు. ఈనెల 12న చింతకుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో జోనల్‌స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలను అండర్-14విభాగంలో బాలబాలికలకు నిర్వహిస్తారు. ప్రాంతీయ క్రీడాపాఠశాలలో జోనల్ స్థాయి అథ్లెటిక్స్ ఎంపికపోటీలను అండర్-14,17 విభాగాలలో బాలబాలికలకు నిర్వహించనున్నారు. ఈనెల 13న జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జోనల్ స్థాయి స్కేటింగ్ పోటీలను అండర్-11,-14,-17 బాలబాలికల విభాగాల్లో నిర్వహించనున్నారు. మల్కాపూర్ రోడ్‌లోని చాంపియన్ క్రికెట్‌అకాడమీలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను అండర్-14 బాలుర విభాగంలో నిర్వహిస్తారు. క్రీడాకారులు ఎస్‌జీఎఫ్ ఎల్‌జిబిలిటీ ఫామ్‌తోపాటు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో హాజరుకావాలని కార్యదర్శి సూచించారు.

శ్రీరాంసాగర్‌కు స్వల్పంగా వరద

జగిత్యాల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి సోమవారం స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతం నుంచి 9,454క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 80.5టీఎంసీలకు గాను ప్రస్తుతం 80.501టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువ, సరస్వతీ కాలువ, మిషన్‌భగీరథ, వరద కాలువ, ఇతరములకు కలిపి ప్రాజెక్టునుంచి 9,454క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

వైభవంగా లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం

● దర్శనానికి బారులు తీరిన భక్తులు



రథం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

పెద్దపల్లి రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవునిపల్లి లక్ష్మీనృసింహస్వామి రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. 9రోజుల నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చివరిరోజు సోమవారం రథోత్సవం (జాతర)తో జాతర ముగిసింది. రథోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్



ఆలయంలో బారులు తీరిన భక్తులు

తోపాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఉదయం స్వామివారిని రథంపై ఊరేగించారు. వాడవాడలా స్వామివారిని ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రథంపై ఉన్న స్వామివారికి కోళ్లు, మేకలతో మొక్కులు సమర్పించారు. గుట్టపై ఉన్న స్వయంభూ లక్ష్మీనృసింహ స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సతీమణి పావని, కుమార్తె వైష్ణవి దర్శించుకొని పూజలు చేశారు. బీజేపీనాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి దర్శించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఆలయ చైర్మన్ సదయ్య, ఈవో ముద్దసాని శంకర్, పంచాయతి అధికారులు కృషి చేశారు. గుట్టపై ఉన్న లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా బారులు తీరగా పోలీసులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్, మంచి నీరు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్‌సీఐ అనిల్‌కుమార్, రూరల్‌ఎస్ఐ మల్లేష్, సుల్తానాబాద్, పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, అర్చకులు శ్రీకాంతచార్యులు, నరసింహచార్యులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే వాహనదారులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసిన ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేశారు. ఆలయ అధికారులతో సంబంధం లేదని నిర్వాహకులు చెప్పడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థుల ఫీజు చెల్లింపు

● చెక్కు రూపంలో అందించిన బీజేపీ నాయకులు



కలెక్టర్ పమేలా సత్పతికి చెక్కు అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పదోతరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చెక్ రూపంలో ఆయా జిల్లాల కలెక్టర్లకు చెల్లించారు. మోదీ గిఫ్ట్ పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదివే విద్యార్థుల పరీక్షఫీజు చెల్లించనున్నట్లు బండి సంజయ్ ఇటీవల కలెక్టర్లకు లేఖలు రాశారు. ఇందులో భాగంగా ఆయాజిల్లాల కలెక్టర్లకు పార్టీ చెక్కులు అందజేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వపాఠశాలల్లో 12వేలమంది పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. కరీంనగర్ 4,363మంది, సిరిసిల్ల 3948, సిద్దిపేట 1013, జగిత్యాల 1434, హన్మకొండలో 690మంది ఉన్నారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ తరపున కరీంనగర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిని గోపి అక్కడి ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు, సిద్దిపేటజిల్లా మాజీఅధ్యక్షుడు మోహన్‌రెడ్డి, జగిత్యాల, హన్మకొండజిల్లాల నాయకులు ఆయా కలెక్టర్లను కలిసి పరీక్ష ఫీజు మొత్తాన్ని చెక్కుల రూపంలో అందించారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ధర్మపురి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో సోమవారం భక్తుల రద్దీనెలకొంది. లక్ష్మీనృసింహస్వామి, అనుబంధ శ్రీరామలింగేశ్వస్వామి, శ్రీఅక్కపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోదావరి నదిలో భక్తులు కార్తీకస్నానాలు ఆచరించారు. గోదావరి పౌరోహితులతో సంకల్పాది పూజలు చేయించుకుని, నదిలో కార్తీకదీపాలు వదిలారు. నరసింహుడి ఆలయంలో భక్తులు స్వామివారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. యమధర్మరాజు ఆలయం వద్ద గండదీపంలో నూనెపోసి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. స్వామివారలకు ఆలయ వేదపండితులు బొజ్జరమేష్‌శర్మ, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ తదితర వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్యపూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయధర్మకర్తల మండలి చైర్మన్ జక్కురవీందర్ ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది సేవలు అందించారు.

కొనసాగుతున్న గోదావరి హారతి



ధర్మపురిలో గోదావరి నది వద్ద హారతి

ధర్మపురి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం పురస్కరించుకొని ధర్మపురి వద్ద గోదావరి హారతిని 20వరోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం లోక క్షేమార్థం, విశ్వశాంతి కోసం ఆలయవేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. మహిళలు దొప్పల్లో దీపాలు వెలిగించి గోదావరినదిలో వదిలి పుణ్యప్రాప్తి పొందారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

కోటిలింగాలలో కార్తీక సందడి..



కోటిలింగాలలో పూజలు చేస్తున్న భక్తులు

వెల్గటూర్ : వెల్గటూర్ మండలం కోటిలింగాలలో కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో గోదావరి స్నానాలు ఆచరించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి గోదావరిలో వదిలారు. అనంతరం శ్రీపార్వతీకోటేశ్వర స్వామిని దర్శించుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయఅర్చకులు నాగరాజుశర్మ, సంజీవ్‌శర్మ భక్తులచే పూజలు చేయించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ పూదరి రమేష్, కార్యనిర్వహణాధికారి కాంతారెడ్డి తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ

● ప్రథమ విజేత కరీంనగర్‌కు చెందిన సమర తేజ



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

వరంగల్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్‌టోర్నీలో కరీంనగర్ జిల్లాకు చెందిన సమరతేజ ప్రథమస్థానంలో నిలువగా వరంగల్ జిల్లాకు చెందిన టి రాజు ద్వితీయస్థానంలో నిలిచాడు. రెండు రోజులుగా హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఓపెన్ టూ ఆల్ చెస్‌టోర్నీ సోమవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు చెస్ క్రీడాపోటీల నిర్వహణ కార్యదర్శి, చీఫ్ ఆర్బిటర్ కన్నా హాజరై మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఓపెన్ టూ ఆల్ చెస్ టోర్నీలో వివిధ జిల్లాల నుంచి 180విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన సమరతేజ ప్రథమస్థానంలో నిలువగా వరంగల్‌కు చెందిన టి రాజు ద్వితీయస్థానం, పెద్దపల్లికి చెందిన విన్సెంట్ తృతీయస్థానంలో నిలిచారని కన్నా తెలిపారు. ఈమేరకు విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్బిటర్లు సీహెచ్ శ్రీనివాస్, డి రియాజ్, టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

తంగళ్లపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న బాల్య వివాహాన్ని సోమవారం అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకివెళితే.. తంగళ్లపల్లి మండలకేంద్రానికి చెందిన బాలుడు, చింతల్‌ఠాణ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకిచెందిన బాలికకు వివాహం జరుగుతుండగా, గుర్తుతెలియని వ్యక్తులు చైల్డ్‌హెల్ప్‌లైన్‌కు ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. అధికారులు అక్కడికి చేరుకుని వివాహాన్ని అడ్డుకుని, బాల్య వివాహం చేస్తే నేరమని ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్యవివాహం జరిపించబోమని తల్లిదండ్రులు ఒప్పందపత్రం అధికారులకు రాసిచ్చారు.

ప్రాథమిక దశ నుంచే క్రీడల్లో ఆసక్తి కనబరచాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న స్పెషలాఫీసర్ దివ్యదర్శనరావు

సుల్తానాబాద్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి కలిగేలా ప్రభుత్వం ఎస్జీఎఫ్ పోటీలు నిర్వహిస్తుందని జిల్లా క్రీడల యువజనశాఖ అధికారి అక్కపాక సురేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే పోటీల్లో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా, ఉమ్మడి కరీంనగర్‌జిల్లా స్థాయి పోటీలను సోమవారం గర్రెపల్లిలో ప్రారంభించారు. ఇందులో పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల వాలీబాల్‌పోటీలు గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించారు. ఇందులో అండర్ 14 బాలబాలికల వాలీబాల్‌పోటీలు నిర్వహించగా పోటీలకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో, గర్రెపల్లి పంచాయతీ స్పెషల్‌ఆఫీసర్ దివ్యదర్శనరావు, డీవైఎస్‌వో అక్కపాక సురేష్, ఎస్‌జీఎఫ్‌కార్యదర్శి ఆసంపల్లిశ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచే క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్‌జీఎఫ్ పేరిట క్రీడాపోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగాలలో 2శాతం కోటా ఇస్తుందన్నారు. ఇటీవల ప్రపంచస్థాయి ఆర్చరీ పోటీల్లో ఎలిగేడు మండలానికి చెందిన చికిత గోల్డ్‌మెడల్ సాధించడం గర్వకారణమన్నారు. ప్రపంచ మహిళల క్రికెట్‌పోటీలో కప్ సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా తమకు ఇష్టమైన క్రీడారంగంలో రాణించాలని కోరారు. అనంతరం గెలిచిన జట్లకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయురాలు కవిత, కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గిన్నె లక్ష్మణ్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల పేట కార్యదర్శి దాసరిరమేష్, అధ్యక్షుడు బాబుశ్రీనివాస్, జాతీయవాలీబాల్ క్రీడాకారుడు కన్నరమేష్, కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆసియా, సౌజన్య, రూప, ఖాజాబీ, స్రవంతి, జమున, వెంకటేష్, కుమార్, సోమశేఖర్, సత్యం, శ్రీనివాస్, కొమురయ్య, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో వరిపొలం దగ్ధం

ఎలిగేడు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరివేణి కొమురయ్య అనే రైతుకు చెందిన ఎకరం పొలం సోమవారం విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే తరుణంలో విద్యుత్‌తీగలు వేలాడుతూ ఒకదానికొకటి తగిలి నిప్పురవ్వలతో మంటలు చెలరేగి పొలం కాలిపోయిందని బాధితురాలు కొమురమ్మ పేర్కొంది. దగ్ధమైన పొలాన్ని ఏఈవో గణేష్ పరిశీలించారు. ఆర్ఐ చంద్రశేఖర్ పంటనష్టాన్ని అంచనా వేసి నివేదికను కలెక్టర్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని ఎలిగేడు సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి కోరారు.



కాలిపోయిన వరి పొలం

ప్రజావాణిలో వినతుల వెల్లువ

- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్


ప్రజావాణిలో సమస్యలు వింటున్న ఇన్‌చార్జి కలెక్టర్


కలెక్టరేట్‌కు తరలివచ్చిన గూడెం డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు


కలెక్టరేట్‌కు తరలివచ్చిన మిడ్‌మానేరు ముంపు గ్రామాల రైతులు

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో వినతులు వెల్లువెత్తాయి. ఫిర్యాదులను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని, ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరుకావాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలిరావడంతో కిటకిటలాడిపోయింది. ఇన్‌చార్జి కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులను కలిసి సమస్యలను విన్నవించి ఫిర్యాదులను అందించారు. ప్రజావాణిలో 86 ఫిర్యాదుల వచ్చాయి. ఇందులో రెవెన్యూకు 30, డీఆర్‌డీవోకు 14, హౌసింగ్‌కు 13, డీపీవోకు 8, ఎస్‌డీసీకి 3, డీఎంహెచ్‌వోకు 3, ఉపాధికల్పన శాఖ అధికారికి 3, సెస్‌కు 2, డీఏవోకు 2, డీసీఎస్‌వోకు 1, డీఈవోకు1, ఏడీ సర్వేయర్‌కు 1, ఎక్సైజ్ శాఖకు 1, జిల్లా రిజిస్ట్రార్‌కు 1, డీవీహెచ్‌వోకు 1, గిరిజన సంక్షేమ శాఖకు 1, లీడ్‌బ్యాంక్‌కు మేనేజర్‌కు 1 చొప్పున వచ్చాయి. సంబంధిత జిల్లా అధికారులకు స్పందించి సకాలంలో పరిష్కరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల్లో ఎన్ని పరిష్కరించారనే విషయాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ అధికారులను అడిగితెలుసుకున్నారు. ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో పరిష్కరించాలని, పెండింగ్‌లో పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇతర అభివృద్ధి పనులను నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఆర్‌డీవో శేషాద్రి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ముస్తాబాద్ మండలం గూడెంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలంటూ లబ్ధిదారులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. గ్రామంలో గత ప్రభుత్వం 48 డబుల్ బెడ్‌రూంలను నిర్మించగా, అందులో మరుగుదొడ్లు, తాగునీరు, మురికికాలువలు, విద్యుత్ లైట్లను ఏర్పాటుచేయకుండానే ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ వస్తుందని అప్పటి కలెక్టర్ హడావిడిగా ప్రారంభించారని తెలిపారు. మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతోపాటు టెండర్‌లను నిర్వహిస్తామని తెలిపారన్నారు. దీంతో తాము కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో నివాసం ఉంటున్నామని, ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కలెక్టర్ స్పందించి సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, లబ్దిదారులు చంద్రిక, పావని, అంజమ్మ, లత, రేణుక, మల్లవ్వ, లక్ష్మీ, శివాణి, సావిత్రి, మమత, ఎల్లవ్వ, స్వప్నలు పాల్గొన్నారు.

పంట పొలాల్లోకి నీరు చేరడంతో నష్టపోతున్నాం..

మిడ్‌మానేరు డ్యాంకు ఆనుకుని ఉన్న పట్టాభూముల్లో సాగుచేసుకుంటున్న పంట పొలాల్లోకి నీరు చేరడంతో నష్టపోతున్నామని, తమకు న్యాయం చేయాలంటూ ముంపు గ్రామాల రైతులు సోమవారం కలెక్టరేట్‌కు తరలివచ్చి ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు వినతి పత్రాన్ని అందించారు. మిడ్‌మానేరులో చేపట్టిన హద్దులను దాటి తమ పొలాల్లోకి నీరు చేరడంవల్ల పది ముంపు గ్రామాలకు చెందిన రైతులం ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో 318 వరకు భూసేకరణ చేశారని, కానీ ప్రస్తుతం 318కాకుండా మరో 50మీటర్లు దాటి నీరు రావడంతో చేతికొచ్చిన పంటలు పాడైపోతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సంజీవరెడ్డి, కొమురయ్య, అంజయ్య, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటితో పాటు జీవనోపాధి కల్పించాలి..


దివ్యాంగురాలైన కూతురుతో కలెక్టరేట్‌కు వచ్చిన జయశ్రీ

ఇందిరమ్మ ఇంటితో పాటు జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని సిరిసిల్ల పట్టణంలోని శివానగర్‌కు చెందిన తోట జయశ్రీ ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వా ల్‌కు వినతిపత్రం సమర్పించింది. తన భర్త తోట శ్రీనివాస్ జీవనో పాధి కోసం అప్పు చేసి మలేషియా దేశానికి వెళ్లి అక్కడ పనులు చేస్తూ ఈ ఏడాది ఏప్రిల్‌లో గుండెపోటుతో మరణించాడని పేర్కొంది. తమకు ఎలాంటి ఆస్తులు లేవని, దివ్యాంగురాలైన తన కూతురితో కలిసి అద్దెకు ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నానని తెలిపింది. ఇన్‌చార్జి కలెక్టర్ స్పందించి తనకు ఇందిరమ్మ ఇంటితో పాటు జీవనోపాధిని కల్పించి పెన్షన్ అందించి ఆదుకోవాలని వేడుకుంది.

నీటి వనరుల లెక్కపక్కా..

(5వ పేజీ తరువాయి)

బోయిన్‌పల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, కోనరావుపేట మండలాల్లో 171 రెవెన్యూ గ్రామాల పరిధిలో 47567 వ్యవసాయ బావులు, బోరుబావులు ఉన్నాయి. ఇందులో 16002 వ్యవసాయ బావులు ఉండగా, 35 మీటర్లలోపు 485 బోర్‌వెల్స్ 35నుంచి 70 మీటర్లలోపు 26829 బోర్‌వెల్స్ 70 మీటర్లపైన 26829 బోరు బావులు ఉన్నాయి. జిల్లాలో 840 చెరువులు, కుంటలు ఉన్నాయి. చిన్న నీటి వనరుల సర్వేలో నీటి లభ్యతతో పాటు చిన్న చిన్న కుంటలు కబ్జాకు గురై రికార్డుల్లో ఉన్న క్షేత్రస్థాయిలో కనుమరుగైన వాటి లెక్కలు కూడా తెలుస్తాయి. నీటి వనరుల లెక్కలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉపయోగపడనున్నాయి.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం


వేములవాడ ప్రధాన రోడ్డులో ప్రారంభమైన డ్రైనేజీ పనులు

వేములవాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన నిర్వసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించింది. అమరవీరుల స్తూపం నుంచి రాజన్న ఆలయం వరకు 750 మీటర్ల పొడవు 80 ఫీట్ల వెడల్పుతో రూ. 6.50 కోట్లతో రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. డ్రైనేజీ పూర్తి అయిన వెంటనే రోడ్డు బీటీ రోడ్డు నిర్మాణం, ఫుట్‌పాత్ పనులు ప్రారంభం కానున్నట్లు మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు.

స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్..

కోనరావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలం మర్తనపేట మార్గదర్శి పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ చిరంజీవి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన లెర్నింగ్ మోడల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని సూచించారు.

సీసీఐ నిబంధనలతో రైతుల ఇబ్బందులు..


పత్తిని తిరిగి తీసుకువెళుతున్న రైతు

వేములవాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వేములవాడ డివిజన్ పరిధిలోని నాంపల్లి, సంకెపల్లి మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లిన రైతులకు కపాస్ కిసాన్ యాప్‌లో తమ భూమి నమోదు కాలేదని కొంతమంది, ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని సీసీఐ అధికారులు చెప్పడంతో మిగిలిన పత్తిని తిరిగి తీసుకువెళ్లి దళారులకు విక్రయిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాంపల్లి, గుండన్నపల్లి, మామిడిపల్లి గ్రామాలకు చెందిన రైతులు వడిచర్ల ఆరోగ్యరెడ్డి, మొండయ్య, చిన్న రాములు మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్‌లోని తమకు నమోదైన మేరకే పత్తిని తీసుకుంటున్నారని, మిగిలిన పత్తిని దళారులకు విక్రయిస్తున్నామని వాపోయారు. ఇప్పటికైనా సీసీఐ అధికారులు ఎకరాకు 7 క్వింటాళ్ల నిబంధనను తీసివేయాలని, రెండవసారి కూడా రైతులకు దిగుబడి వస్తుందని, రెండవ సారి కూడా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీసీఐ సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ రఘురామ్‌ను వివరణ కోరగా సీసీఐ నుంచి వచ్చిన నిబంధనలను అనుసరిస్తున్నామని, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు కానీ భూమి వ్యవసాయాధికారుల పరిధిలో ఉటుందని తెలిపారు.

బీసీ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : బీసీల 42 శాతం రిజర్వేషన్‌ను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముద్రకోల అంజనేయులు డిమాండ్ చేశారు. బీఎల్పీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సిరిసిల్ల కలెక్టరేట్‌కు బీఎల్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు తరలివచ్చి జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల్‌ఠాణా రాజు, సిరిసిల్ల శంకర్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి


రాగట్లపల్లిలో తేమ శాతం పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్


విద్యార్థులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

ఎల్లారెడ్డిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, సింగారం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చిన ధాన్యం ఎంత..? ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సింగారం గ్రామంలో తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లర్లు దింపుకోవడం లేదని, అదనంగా కోత విధింపునకు అంగీకరిస్తేనే అన్‌లోడ్ చేసుకుంటున్నారని రైతులు ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో స్పందించిన ఆమె ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్‌బేగంను ఆదేశించారు. అన్నదాతలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ హెచ్చరించారు.

నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించాలి

మండలంలోని రాగట్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గది, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు. చిన్నారుల పేర్లను బోర్డుపై రాయించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిత్యం చదివించడం, రాయించడంతో పాటు అభ్యాసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనంలో ఏమైనా సమస్యలున్నాయా..? అని వంట నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. లబ్ధిదారులు త్వరతగతిన పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాలు, ప్రభుత్వం చెల్లిస్తున్న బిల్లులపై ఆరా తీశారు. నిర్మాణాల్లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను సద్వినియోగం చేసుకుని స్వంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్‌బేగం, ఇన్‌చార్జి తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీవో రాజు, ఆర్ఐ శ్రవణ్, ఐకేపీ ఏపీఎం నర్సయ్య, తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గం

సిరిసిల్ల టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. పద్మశాలి కల్యాణ భవనంలో ఎన్నికల అధికారి మామిండ్ల భూపతి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. నూతన కార్యవర్గ సన్మానించారు. స్థానిక మార్కండేయ దేవాలయంలో నూతన కార్యవర్గం సభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షులు మోర రవి, గాజుల బాలయ్య, కోశాధికారి యెల్లె శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్, డైరెక్టర్లు, మహిళ సంఘం అధ్యక్షురాలు కాముని వనిత, సంఘం యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపెల్లి పూర్ణచందర్, సంఘం మాజీ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంచె శ్రీనివాస్, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అందెశ్రీకి ఘన నివాళి




భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జూకంటి, సిరిసిల్లలో సాహిత్య సమావేశంలో మాట్లాడుతున్న అందెశ్రీ(ఫైల్)

సిరిసిల్ల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కవి, రచయిత, గాయకుడు, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మృతికి జిల్లా కవులు, రచయితలు, తెలంగాణ ఉద్యమకారులు నివాళులు అర్పించారు. సోమవారం అందెశ్రీ కడసారి చూపు కోసం కవులు, రచయితలు హైదరాబాద్ తరలివెళ్లారు. అందెశ్రీ తెలంగాణ ఉద్యమ సమయంలో జిల్లాలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు సాహిత్య కార్యక్రమాలు పాల్గొన్నారు. జిల్లా రచయితల సంఘం, మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి, తెలంగాణ ఉద్యమకారులు హైదరాబాద్‌కు తరలివెళ్లి ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అఖిలభారత తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు, రచయిత జూకంటి జగన్నాథం, బాల సాహితీవేత్త డాక్టర్ కందేపి రాణి, రచయితలు ఆడెపు లక్ష్మణ్, బూర దేవానందం, నాగరాజు, భూమేష్ తదితరులు సంతాపం తెలిపారు.

- వేములవాడ : కవి, రచయిత అందెశ్రీ మరణంపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. అందెశ్రీ అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ పాటను ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించిందని గుర్తు చేశారు. ఈ విషాద సమయంలో అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.
- ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కవులు, రచయితలు సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఏజీపీ కృష్ణ, తెలంగాణ వివేక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్శరాములు, జిల్లా అధ్యక్షుడు భక్తర్, రచయితలు రమేశ్, శంకరయ్య, మహేందర్, లక్ష్మణ్, దేవరాజు, ధనరాజ్, నీలకంఠం, నాయకులు బాల్‌రెడ్డి, రామచంద్రం, రాజ్‌కుమార్, రాజయ్య, దేవయ్య, శ్రీనివాస్, రాజం, రమేశ్, వెంకట్‌రెడ్డి, మహేందర్, రవి, లాల్‌మహ్మద్ ఉన్నారు.
- సిరిసిల్ల టౌన్ : అందెశ్రీ మృతిపై సంతాపం తెలుపుతూ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అత్య వేదిక సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- వేములవాడ : వేములవాడ గౌతం మోడల్, ద్రోణ, స్కై. స్కూల్‌లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపాన్ని వ్యక్తంచేశారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- చందుర్తి : చందుర్తి మండలం సనుగుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, ఉపాధ్యాయులు కోరేపు శ్రీనివాస్, నాగమణి, హరిప్య, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

ఎల్లారెడ్డిపేట, నవంబరు10(ఆంధ్రజ్యోతి): రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి రాహుల్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గరాజేశ్వరతండాలోని పశువులకు సోమవారం టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బంది కిషోర్, లక్ష్మీ, స్థానిక లు తిరుపతినాయక్, బాలు, మురళీ, రాజు పాల్గొన్నారు.

వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేశం

సిరిసిల్ల టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణానికి చెందిన దుబాల వెంకటేశం తెలంగాణ వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సోమవారం హైదరాబాద్ శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ వారాల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం అనంతరం తెలంగాణ వారాల సంఘం రాష్ట్ర ఎన్నికలు జరగాయి. సిరిసిల్లకు చెందిన దుబాల వెంకటేశం వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. వెంకటేశంను నాయకులు గాజుల చంద్రశేఖర్, పాపిశెట్టి రమణ య్య, పాపిశెట్టి వెంకటేశం, పసుల నవీన్‌కుమార్, పాపిశెట్టి మురళిమోహన్, కొండమీది శ్రీనివాస్, గాజుల కృష్ణ, కొప్పుల రాములు, జిల్లా సంఘం నాయ కులు సన్మానించి అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అభినందించిన నాయకులు

ఇల్లంతకుంట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రానికి చెందిన ముంజ లాస్య బీడీఎస్ సీటు సాధించగా నాయకులు సన్మానించారు. గౌడసంఘ భవనంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో లాస్య భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు, కాంగ్రెస్ నాయకుడు మామిడి రాజు, గౌడసంఘ నాయకులు కొయ్యడ రాజయ్య, అంతటి రమేష్, బండారి శ్రీనివాస్, భాస్కర్, రాజు, సత్యం, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకాదేవి ఆలయానికి కుర్చీల వితరణ

ఇల్లంతకుంట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని శ్రీరేణుకాదేవి ఆలయానికి దాతలు కుర్చీలను వితరణ చేశారు. గౌడసంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో తూముకుంట మోహన్‌రెడ్డి, కట్ట నర్సింహారెడ్డి, మారుపాక అనీల్‌కుమార్‌లు 30కుర్చీలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో హైమాస్ట్ లైట్లను మామిడి రాజు, మూడు మీల్స్ టేబుల్స్‌ను కాసుపాక శంకర్, పర్స అయిలయ్య, మామిడి రాజులు విరాళంగా అందించారు. గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, కోశాధికారి ముంజ భాస్కర్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

బీసీ బిల్లును ఆమోదింపజేయాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టసభలో బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప జేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కార్మిక భవనంలో తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మృతికి సంతాపం తెలుపుతూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో రవి మాట్లాడారు. సోమ నాగరాజు, నేరెళ్ల రాజు గౌడ్, సదానందం, ఉప్పునూటి రాజు, కుమ్మరి లింగం, గోపాలు పాల్గొన్నారు.

ప్రధానరోడ్డుపై గుంతల పూడ్చివేత

ఇల్లంతకుంట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముస్కానిపేట నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ కట్ట వద్దకు ఉన్న ప్రధానరోడ్డుపై సోమవారం గుంతలను పూడ్చివేశారు. రోడ్డుపై గుంతలు, ఇరువైపుల చెట్ల కొమ్మలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుంతలు పూడ్చివేయాలని సూచించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.

ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం

ఇల్లంతకుంట, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని మండలకేంద్రంలోని కేరళ మోడల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సోమవారం విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. జిల్లాపరిషత్ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు మహేష్‌చంద్ర ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్‌రెడ్డి, బాలకృష్ణ, బీజు, ఘనీ, ఏబీన్, సుష్మ, దివ్య, రేణుకలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు..

ఇల్లంతకుంట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు పేర్కొన్నారు. మండలంలోని రేపాక గ్రామంలో బ్లాక్‌లెవల్ క్రీడాపోటీలలో కబడ్డీలో విజేతలుగా నిలిచిన ఇల్లంతకుంట జట్టును సోమవారం అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లంతకుంట క్రీడాకారులు అన్ని పోటీలలో విజేతలుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

తంగళ్లపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మండిపడ్డారు. సోమవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు బుర్ర శ్రీని వాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కోడం రమణ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలన్నారు.

నూతన కార్యవర్గం

గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ తంగళ్లపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడిగా కంసాని రవీందర్, కార్యదర్శిగా మాట్ల ఎల్లవ్వ, కోశాధికారిగా రడం పద్మ, ఉపాధ్యాక్షులుగా ఏర్ల శ్రీనివాస్, పసుల శ్రీనివాస్, పసుల రమేష్, లింగంపల్లి ప్రవళిక, సహాయ కార్యదర్శులుగా వెలిశాల పోచయ్య, తుమ్మల రాములు, పొన్నాల పర్శరాములు, బడుగు రేనవ్వలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రంగవల్లి వార్షికోత్సవ సభ వాయిదా..

వేములవాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రంగవల్లి విజ్ఞాన కేంద్రం ప్రథమ వార్షికోత్సవ సభ ఈనెల 13వ తేదికి వాయిదా పడినట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వాగ్గేయకారుడు, డాక్టర్ అందెశ్రీ అకాల మరణంపై అరుణోదయ విమలక్క తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు. సోమవారం జరగాల్సిన వార్షికోత్సవ సభను 13వ తేదికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

బాధితురాలికి చెక్కు అందజేత

బోయినపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జగ్గారావుపల్లిలో విద్యుత్ షాక్‌తో సోమవారం గొర్రె మృతిచెందింది. బాధితురాలైన కొండవేని రాజవ్వకు సెస్ సంస్థ నుంచి రూ.7వేల చెక్కును బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఏఈ గాదపాక ప్రశాంత్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు కొట్టెపల్లి మల్లయ్య, సీతారాం రవి, మాజీ సర్పంచ్‌లు గన్‌రెడ్డి శ్రీనివాస్, సంధి సంపత్‌కుమార్, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ కార్యవర్గం

కోనరావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండల టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా గాలిపల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా ఇప్పలపల్లి శ్రీనివాస్, కట్ట రాజమణి, ప్రధాన కార్యదర్శి కాశెట్టి యుగేందర్, కోశాధికారి కీర్తిశం, కార్యవర్గ సభ్యులుగా దుండేపల్లి రాజేందర్, వంగరి లక్ష్మీప్రసాద్, మాడుగుల రేణుక, పుట్ట ప్రవళికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజులు ఉన్నారు.

విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా మణికంఠరెడ్డి పాల్గొన్నారు. మణికంఠరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా కార్యదర్శి మంద అనిల్, ఉపాధ్యక్షుడు ఆదిత్య, నాయకులు బండి ప్రణయ్, తాలూక శివసాయి, విద్యార్థులు పాల్గొన్నారు.